# సంపాదించని డబ్బు




లేళ్లపల్లి వెంకటలక్ష్మీనారాయణ

ధర్మారావు కాలేజినుంచొచ్చి యింట్లోకి వెళ్లబోతూ తన యింటికి రెండు వైపుల వున్న యిళ్లవంక వకసారి చూశాడు. ధర్మారావుకు యిలా ఆ యిళ్లవైపు చూసి లోపలి కెళ్లటం రోజూ అలవాటు. అందుకు కారణం లేకపోలేదు. అతను అద్దెకు వుండే ఆ పెంకుటింటికి మూడు ప్రక్కలా వున్న ఆ యిళ్లు అతనింట్లో వచ్చే మనస్తాపాలకి, అశాంతికి కారణం. అతనలా ఆ యిళ్లవైపు చూస్తూ వుండగానే ఒక యింట్లోంచి ఫియట్‌కారు, యింకో యింట్లోంచి అంబాసిడర్‌కారు బయటకు దూసుకొచ్చి రోడ్డెక్కినయ్. అయిదింటిదాకా కాలేజీలోవుండి అయిదున్నరకు యింటికొచ్చే ధర్మారావుకు ఆవేళ్టికి కార్లల్లో క్లబ్బులకి బయల్దేర్తున్న ప్రక్కయిళ్లల్లోని శివరాప్, నారాయణ రోజూ కనిపిస్తూనే ఉంటారు. శివరాప్, నారాయణ వుండేవాట్ని యిళ్లు అన కూడదు. అవి భవంతులు. ఆ భవంతులమధ్య యీ పెంకుటిల్లెందుకున్నదా?' అని ధర్మారావు రోజూ విచారిస్తాడు. ఉన్నా తనీ యింటినే ఎందుకు అద్దెకు తీసుకున్నానా అని బాధపడ్తాడు. చిన్న యిల్లు, ముందువైపు పూలమొక్కలు .....యివన్నీ ధర్మారావుకు ఆ యిల్లంటే యిష్టాని కల్పించినయ్. పైగా మూడు వందలు జీతం వచ్చేతను యేభై రూపాయల కంటె ఎక్కువ అద్దె యిచ్చుకోలేడు. ఆ మాత్రం అద్దెకు ఆ పట్టణంలో అలాంటి యిల్లు దొరకటం నిజంగా అదృష్టమే. ఆ మాటే ధర్మారావు భార్య రమ కూడా మొదట్లో అనేది. కానీ నాలుగయిదు రోజులు ఆ యింట్లో వుండి ప్రక్క యిళ్లల్లోని వ్యక్తుల్ని, వాళ్ల వస్తువుల్ని చూస్తూ వుంటే తాముండేదీ వక యిల్లేనా, తాము జీవించేదీ ఒక జీవితమేనా అనే బాధ రమలో రోజు రోజుకూ అధికం అవుతోంది.

'రమా!' అంటూ తలుపు తట్టాడు ధర్మారావు.

రమ తలుపు తీసింది. ముందు గదిలోకి వెళ్లి బూట్లు విప్పుకుంటుండగానే రమ చెప్పటం మొదలెట్టింది.

"ప్చ్, ఛీ.....మధ్యాహ్నం మూడు గంటల్నుంచీ మొదలెట్టినా యీ కుంపటి వెలిగించటం నా చేత కాలేదు.....నాకు తెల్సు. నా ప్రాణం యీ కుంపటి వెలిగించటంతోనే పోతుంది. ఎవరింట్లో చూసినా స్టౌలు, కాల్‌గ్యాస్‌లు.....నా మొహానికా అదృష్టం లేదు....."

ధర్మారావు బూట్లు విప్పుకోవటం ఆపి ఒక్క క్షణం భార్య ముఖంలోకి చూశాడు. ఒకనెల క్రితంవరకూ భార్య యిలా చెప్పినపుడల్లా 'ఉన్నదాంతో సంతృప్తిపడటం' అన్న విషయంమీద ఒక చిన్న లెక్చరు సమాధానంగా యిచ్చేవాడు. తను చెప్పేదంతా వృధా అని తెల్సుకుని యిప్పుడు మానేశాడు. వేదాంతిలా ఒక నవ్వుమాత్రం బలవంతంగా నవ్వుతాడు. ఇప్పుడూ అదే పని చేసి మళ్లీ బూట్లు విప్పుకోవటం మొదలెట్టాడు.

"ఇంకో అరగంటాగితేగానీ మీకు కాఫీ రాదేమో....అప్పటికయినా నా ప్రాణం తియ్యకుండా యీ కుంపటి వెలిగితేను" అంటూ లోపలికి వెళ్లింది రమ.

ధర్మారావు బూట్లు విప్పి సాక్సు తియ్యటం మొదలెట్టాడు. సాక్సు రెండు మడమల దగ్గర, ముందువైపు చిరిగున్నయ్. బొటనవ్రేళ్లు ఆ చిరుగుల్లో పడి సాక్సు ఒకంతట కాళ్లనుంచి రాలేదు. ధర్మారావు నవ్వుకున్నాడు. కొత్త సాక్సు కొందామని రెండు నెలలనుంచీ ప్రయత్నం. ఎప్పటికప్పుడు 'టైట్ బడ్జెట్'వల్ల పై నెలకి వాయిదా వెయ్యటం అలవాటయిపోయింది.


బూట్లని ఒక మూలకి తోసి కిటికీ దగ్గర నిలబడ్డాడు. శివరావ్ భార్య పోర్టికోలో కూర్చుని నాజూకుగా అల్సేషియన్ కుక్కకి బిస్కట్లు విసుర్తోంది. చైనావాళ్లని భారత భూభాగంనుంచి కదిలేట్టు చెయ్యొచ్చేమోగానీ, యీవిణ్ణిమాత్రం పోర్టికోలోంచి నాలుగడుగులు బయటకు వేయించలేం. వాళ్ల బ్యాంకుఎకౌంటు, ఇనప్పెట్టల సైజుకి సాక్ష్యం అన్నట్టు ఆవిడ శరీరం పెరిగిపోకుండా అలాగే ఉండిపోయింది. పోర్టికోలో కూర్చునుంటె ఒక చిన్న సైజు పర్వతం మాదిరుంటుంది...నౌకరు కాఫీ కప్పు తీసుకొచ్చి ఆవిడ కిచ్చాడు. ఆ నౌకరు తెచ్చింది 'కాఫీ' అనుకున్నాడు ధర్మారావు. కానీ అదేదో విలువైన టానిక్కు అయ్యుంటుంది. ధర్మారావుకు యీ విలువైన పానీయాల్ని ఎడ్వర్టయిజుమెంటుల్లో చూసిన గుర్తేగానీ తనింట్లో ఎప్పుడూ చూడలేదు...ఆవిడ కాఫీ లాంటి దేదో తాగుతుంటె తను కాఫీ తాగలేదని గుర్తుకొచ్చి వంటింట్లోకి చూశాడు ధర్మారావు. రమ కుంపటి విసుర్తోంది. కుంపటిలో నిప్పంటుకున్న సూచనలేవీ కనిపించలేదు. రమ ముఖం ముప్పయ్యో తారీఖున ధర్మారావు ముఖం ఉన్నట్లుంది.

మళ్లీ ముందు గదిలో కొచ్చాడు ధర్మారావు.

పక్కింటి భారీ శరీరం ఆవిడ ద్రాక్షపళ్ల బుట్ట ముందు పెట్టుక్కూర్చుంది. ఆవిణ్ణి ఎప్పుడు చూసినా ఏవో చిరుతిళ్లు తింటూనే వుంటుంది. 'మీ రీ జన్మకి తినాల్సిందంతా యిప్పటికే తినేశారు. యింక అన్నం తినొద్దు' ని డాక్టరు ఆమె ఆరోగ్య పరిస్థితిదృష్ట్యా సలహా యిచ్చాట్ట. ఆవిడ 'సరే'నని అన్నం మానేసి చిరుతిళ్లమీద పడింది. పైగా డాక్టరు తినమన్నాడంటుంటే కూడాను. ఆవిడకేం తినక? ఆవిడొక దత్తపుత్రుడి భార్య. ఈ దత్తపుత్రుల్ని చూస్తుంటె ధర్మారావుకొక విధమైన అసహ్యం. ఒక ప్రసిద్ధ రచయిత అన్నట్టు వీళ్లని గురించి ఆలోచిస్తుంటె ధర్మారావుకు ఒళ్లు గగుర్పొడుస్తుంది.అయినా వీళ్లు పెట్టిపుట్టిన అదృష్టవంతులు. ఈ భారీ శరీరం ఆవిడ భర్త పెంపకానికొచ్చిన పెద్దమనిషి. ఆయనెవరో అడ్డమైన గడ్డితిని డబ్బు సంపాదించి చచ్చిపోబోతూ యితగాణ్ణి పెంచుకుని యితగాడు యింటి పేరు మార్చుకున్నందుకుగాను లంచంగా కాబోలు తన ఆస్తంత యిచ్చిపోయాడు. చచ్చిపోతూ 'నాయనా! నువ్వు చెయ్యాల్సిందల్లా ఏమీ లేదు.; నా ఆస్తి తింటూ, పిల్లల్ని కంటూ నా వంశాన్ని వృద్ధి చెయ్యి' అన్నాట్ట. అలాగే చేస్తానని మాటిచ్చాడీ గాడు. అయినా గోళ్లు గిల్లుకుంటూ కూర్చోటం ఇష్టంలేక రాజకీయాల్లోకి దిగుదామనే వుద్దేశ్యం వచ్చి స్నేహితుల్ని సలహా అడిగాడు. వాళ్లు— భేషుగ్గా వుంది నీ వుద్దేశ్యం. ఆ పనే చెయ్యి. ఈనాడు రాజకీయ నాయకునికి పార్టీలు మార్చాల్సిన అవసరం ఎంతయినా వుంది. ఆస్తికోసం తల్లితండ్రుల్ని వదిలేసి యింకోళ్లని తలిదండ్రులుగా చేపట్టిన నువ్వు రాజకీయాల్లో బాగా షైనవుతావ్' అన్నారు. అందుకనితగాడు రాజకీయాల్లోకి దూకాడు. ఇలా ఎవరో సంపాదించిన ఆస్తిని ఖర్చు చేస్తూ యింట్లోకి అన్నీ అమర్చుకోవటం ఒక గొప్ప విషయంగా వాళ్లు భావించవచ్చు; కానీ రమకు కూడా యీ వుద్దేశ్యమే రావటం విచారించదగ్గ విషయం.....

ధర్మారావు వంటింట్లోకి తొంగి చూశాడు. రమ కుంపటి విసురుతోంది. కుంపట్లో అడుగు నెక్కడో నిప్పురవ్వ మెదుల్తోంది. రమ ముఖం ముప్పయ్యొకటో తారీఖు సాయంత్రం ధర్మారావు ముఖం వున్నట్లుంది.

ధర్మారావు మళ్లీ ముందు గదిలో కొచ్చాడు. ఇటువైపు కిటికీలోంచి నారాయణ యింటివైపు చూశాడు. నారాయణ పిల్లలు మైదానం లాంటి యింటి ఆవరణలో బంతులతో ఆడుకుంటూ...ఏంవిటి మనిషీ!... ఏంవిటీ మనిషీ! అని యింగ్లీషులో ఒకళ్ళనొకళ్లు కసురుకుంటున్నారు. మధ్యమధ్య బంతితో నౌకరు



వీపుమీద కొడుతూ కేరింతలు కొడుతు న్నారు. ధర్మారావుకు పూలచెట్ల దగ్గర కూర్చుని విరిగిన గిలక్కాయలు ముందు వేసుకు కూర్చుని వీధిలోపోయే కార్లవంక పక్కింటి పిల్లలవంక చూస్తున్న రాము, లక్ష్మి కనిపించారు. వాళ్లిద్దరూ వాళ్ల పుట్టిన దగ్గర్నుంచి గుండ్రంగా తిరిగే రైలు బండి కొనిపెడ్తానని ఆశ పెడుతున్నాడు...

'నాన్నగారూ!' అంటూ రాము ధర్మా రావు దగ్గర కొచ్చాడు.

'ఏమిటి బాబూ!' అన్నాడు ధర్మారావు రాముగాని దగ్గరకు తీసుకుంటూ.

# సంపాదించని డబ్బు


'నాన గారూ! ఇందాక సురేష్ వాళ్ల మూడు చక్రాల సైకిల్ మీద ఎక్కనివ్వ మంటె ఎక్కనివ్వలేదు. నాకు అట్లాంటి సైకిలు కొనిపెట్టండి' అన్నాడు రాము.

ఆ సురేష్ పక్క భవంతిలోనిదత్తపుత్రుని పుత్రుడు. 'అలాగేబాబూ.......కొంటాను' అన్నాడు ధర్మారావు బాబుని ఒళ్లో కూర్చో బెట్టుకుంటూ.

'ఆ.....నీకు సైకిలు కూడాను!! ఒక స్టౌ కొంటానికే మనకు గతిలేదు' అంటూ రమ కాఫీ కప్పుతో గదిలో కొచ్చింది.

'రమా! నోర్మూయ్...ఇష్టం వచ్చినట్లు మాట్లాడకు' అంటూ ధర్మారావు విసురుగా కుర్చీలోంచి లేచాడు. రమ మాట్లాడలేదు.

'అయినా యిది నీ తప్పుకాదు. చుట్టూ వున్న వ్యక్తుల్నిచూస్తుంటె నీకు మన పేద రికం గుర్తుకు రావటం సహజం. కానీ నేను బ్రతికేది, మిమ్మల్ని బ్రతికించేది నా శక్తితో న్యాయంగా సంపాదించే సంపాద నతో. అందులోని సంతృప్తి నువ్వు గ్రహించ నంతవరకూ నీకహో, నాకూ...యీ యింట్లో ఎవ్వరికీ మనశ్శాంతి ఉండదు' అని ధర్మా రావు పెరటివైపు వెళ్ళాడు.




నారాయణ యింట్లోని రేడియోగ్రాం తెలుగు పాటలు వినిపిస్తోంది. వాళ్లింట్లో బోల్డు మెత్తని పరుపులు, ఫేన్లు, రేడి యోలు, రేడియోగ్రాంలు. వీటన్నిటిమధ్య వుంటూ తమ కేమీ లేదని రమ బాధపడటం సహజం..... ధర్మారావు నూతి గట్టుమీద కూర్చున్నాడు. నారాయణ పెళ్లాం, పిల్లలు పెద్దగా నవ్వుతున్నారు. ఏదో అశ్లీలపుపాటకు అర్థం విడమర్చి చెప్పుకుని కాబోలు! నారా యణ యీనాడు యీవూళ్లో పెద్ద వ్యాపారి. కానీ నారాయణ తండ్రి కొన్నేళ్ల క్రితం హైదరాబాదులో కూలి పని చేసుకునేవాడు. ఒకసారి మూసీనదికి ఉధృ తంగా వరదలొచ్చినయ్. వరద రెండు మూడు రోజులు నగరాన్నంతా భీభత్సం చేసింది. ఆ రెండు రోజులూ ప్రాణా ల్నెలాగో రక్షించుకుని వరద యింకా తగ్గు ముఖం పట్టకముందే నారాయణ తండ్రి వీధులవెంట పడ్డాడు. ఎందరో మార్వాడీ వాళ్ల భార్యల శవాల దగ్గర అయ్యో.. అక్కయ్యో అనో యింకా ఏదో వరస పెట్టో ఏడుస్తూ, వాళ్ల తాలూకు మనిషినే నని ప్రజల్ని మభ్యపెట్టి, ఆ శవాలమీది నగలన్నీ చేజిక్కించు కున్నాడు. ఈ నగలన్నీ పోగు చేసుకుని హైదరాబాద్ వదిలేసి యీ వూరొచ్చి స్థిరపడి యింతటి యిల్లు కట్టించి, ఆస్తినంతా కొడుకులైన నారా యణకూ, రాజుకూ వదిలి చచ్చిపోయాడు. కొంత డబ్బు సంపాదించిన తర్వాత ఆ డబ్బే యింకా ఎక్కువ డబ్బు సంపాది స్తుంది. నారాయణ విషయంలో కూడా యిట్లాగే అయ్యింది. నారాయణ ఏదో వ్యాపారం పెట్టాడు. చెయ్యి గల్గిన అన్యా

ఈవాలన్నీ చేస్తూ డబ్బు సంపాదిస్తు న్నాడు. నారాయణ తమ్ముడు రాజు బి. ఎల్. బలపంతం మీద పేస్తే బోర్డు కూడా కట్టాడు. దారేపోయే వాళ్ళు ఆ బోర్డు చూసి బోర్డు వెనకాల వుండే ఆ భవంతిని చూసి చాల పెద్ద ప్లీడరు కాబోలు అని అను కుంటారు. నారాయణ కూడా 'అవునవు నంటాడు తన దగ్గర ఎవరన్నా ఆ మాటంటే. కాని నిజం మాత్రం యిది:

## సంపాదించని డబ్బు

రాజు ఆడే క్రికెట్టు గ్రౌండు దగ్గర ఏ రిక్షా వాడన్నా రాజుని 'బాబు గారూ కోర్టు కెటువైపెళ్ళాలి అని అడిగితే కాస్సేపు బజారుకు అటు వైపు యిటువైపు చూసి 'అ స్పైకెళ్ళి ఆ హొటల్దగ్గర అడగవోయ్ అంటాడు. 'తండ్రి సంపాదించిన డబ్బువల్లే తామిలా గొప్పగా చెప్పుకోబడుతున్నారు అని ...స్న దమ్ముల్లో ఎవ్వరూ ఒప్పుకోరు.

ధర్మారావు అప్పుడప్పుడూ రమతో అంటూ వుంటాడు: 'ఈ శివరావ్, నారా యణ, రాజు.... వీళ్ల నెప్పుడూ యింత ఆస్తి వుంది గనుక గొప్ప వాళ్లని ప్రజలు అనుకుంటున్నారు. వీళ్ళు మైనస్ వీళ్ల తండ్రు లిచ్చిన ఆస్తి ఏమిటో తెల్సా? జీరో.... కానీ ఈ రోజుల్లో యిలా ఎవ్వరూ ఆలోచించరు. అదే ఈ నాటి దవుర్భాగ్యం' అయినా యింట్లోకి కావ ల్సిన వన్నీ వాళ్లు అమరుస్తున్నారుకాబట్టి రమ దృష్టిలో వాళ్లు సమర్ధులే. రమ ఆలోచనాపరిధి నూతిలోని కప్పకన్నా అధ్వాన్నం.

ధర్మారావు నూతి గట్టు మీద కూర్చుని తన యింటికి వెనక వైపునున్న మేడ మీదికి చూశాడు. అక్కడేదో పేరంటం జరుగుతోంది. ఆడవాళ్లందరూ 'గల గల' మాట్లాడుకుంటూ ఆ యింటి నొక రైల్వే ప్లాట్‌ఫారం మాదిరి మార్చేశారు.. ధర్మా రావుకు గుర్తొచ్చింది. ఆ యింట్లోని ఒక పిల్లకి పుట్టిన్రోజు పండగ చేస్తున్నార్ట. పొద్దున పేరంటానికి కూడా పిల్చారుట. మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు రమ సాధించటం మొదలెట్టింది.

'ఎవరికైనా వుంది ఈ అచ్చటా ముచ్చటా. మనింట్లోనే యీ విపరీతాలన్నీ. పిల్లలకి పుట్టిన్రోజు పండగ జరపటానిక్కూడా మనకి గతిలేదు.!

ధర్మారావు అన్నం మధ్యలోంచి లేచి వెళ్లిపోయాడు. ఇలా సాధించటం అనేది ఆడవాళ్లకు మామూలే. తండ్రి చిన్నప్పుడే చనిపోయి ఆడ పెత్తనంలో పెరిగిన ఆడ పిల్లలకు మరీ ఎక్కువగా అలవడుతుంది. రమ యీ కోవకు చెందిందే. ఇలా యిందర్నీ పిల్చి ఒక పాతిక రూపాయలు ఖర్చు చేసే కంటె, ఒక అయిదు రూపాయలు పెట్టి ఒక చాక్లెట్ కొని పిల్లల కిస్తే పుట్టిన్రోజు ఘనంగా జరుపుకున్నట్టే లెక్క అని ధర్మా రావు సిద్ధాంతం.... మామూలు పరిస్థి తుల్లో అయితే రమ యీ విషయంలో గల అనుచిత్యాన్ని అర్థం చేసుకునేదే. కానీ చుట్టూవున్న ఆడంబరాన్ని చూస్తూ తన ప్రస్తుత పరిస్థితులలో రాజీ పడలేక పోతోంది.




రైల్వే స్టేషన్ వద్ద: రామాలయంవీధి.



ఏజెంట్లు కావలెను

(రు. 1000/- సంపాదించండి)

జీతంమరియుకమిషన్‌మీద స్టాండర్డ్ ఆఫ్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్లు మరియు ఇండియన్ ఆర్టు చీరలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు



ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు మరియు కాంప్లిమెంట్ కై నేడే వ్రాయండి.

BHARAT AGENCIES, (59)
Kolhapur, Delhi—7.



# NOVEL QUIZ No. - 1 (సాహిత్య పదావళి)

[సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నిర్వహింపబడుచున్న సాహిత్య పోటీ]

| | | |
|---|---|---|
| రూ. 1200 గెలుపొందండి<br>ఆల్ కరెక్టుకు మాత్రమే బహుమతి. | 1 ఎంట్రీ రుసుము రు: 1/—<br>ఒకరు ఎన్ని ఎంట్రీలయినా పంపవచ్చును.<br>1 రూ. కు 1 ఎంట్రీ.<br>3 రూ. కు 4 ఎంట్రీలు.<br>5 రూ. కు 10 ఎంట్రీలు పంపవచ్చును. | ముగింపు తేది :<br>9—5—1970<br>డ్రా తేది :<br>14—5—1970 |

1. — కలహాపుము రేపును [పగ/అప్పు]
2. విరాగి, విష్ణురుడు అయిన వ్యక్తితో ఒకా నొకప్పుడు — సముద్రం ఉప్పొంగును. [ఆనంద/కరుణా]
3. భగవంతుడు మనిషికీయుగల వరం — ప్రసా దించడం మాత్రమే. [అవకాశాలను/ ఆశాజ్యోతిని]
4. గాంధీజీ దేశ నాయకుడై, దేశ నాయకుడు గానే — [చనిపోయినాడు/జీవించుచున్నాడు]
5. — నిలువకుము [గొప్పవారున్నచోట / పాపా త్ములున్నచోట]
6. ఒకరిని బాగుపరచడం, మానడం అన్నది మన చేతుల్లో వున్న — [పని/పనికాదు]
7. — ఉపయోగపడని రచన రచన కాదు. [రచయితకు / చదువరికి]
8. — ప్రపంచం నడుస్తూంది [ప్రేమతోనే/ ధనంతోనే]

నిబంధనలు:—[1] ఇవ్వబడిన క్లూలన్ని యూ గ్రంథములలో రచయితలు వాడినవే. రచయిత వాడినపదమే సరియైనది. [2] విజేత లందరికీ ప్రైజు పంచబడును. ఆల్ కరెక్టు లేనియెడల ఒక తప్పుకు, అదీలేని ఎడల రెండు తప్పులకు అవిధముగా ప్రైజు పంచబడును. [3] ఎంట్రీ రుసుము M. O. ద్వారాగాని క్రాసుచెయ్యని I. P. O. ద్వారాగాని నగదు రూపమునగాని పంపవలెను. [4] ఎంట్రీలను తెల కాగితంపై వ్రాసి పంపవచ్చును. మీరు సరియైనదనుకున్న పదమును, క్లూ నెంబరు వేసి దానికి ఎదురుగా వ్రాసి పంపవచ్చును. కొట్టివేతలు ఉండరాదు. [5] విజే తల లిస్టుకు 20 N. P. స్వంత అడ్రసుగల కవరును పంపవలెను. [6] కూపను M.O. రసీదుల వెనుకవైపు మీ అడ్రసు స్పష్ట ముగా వ్రాసి పంపవలెను.

**Address: Director, NOVEL QUIZ — No. 1**
**Frenchpet, Machlipatnam-2 (Krishna Dt.)**

వెనకే యింట్లో వున్న వాళ్ళు విన్న పుట్టి(నోజా పండగలయినా చెయ్యగలరు. ఆయనేదో గవర్నమెంటాఫీసులో — ఏదో టాక్సాఫీసులో కాబోలు— పనిచేస్తున్నాడు. నెల కొచ్చేది మూడు వందల జీతం. నూట యాభై రూపాయల అద్దె పెట్టి ఆ మేడ పై భాగాన్ని తీసుకున్నాడు. ధర్మారావు యింట్లో లేని వస్తువులు చాలా ఆ ఇంట్లో వున్నయ్. 'ఈనాడు వ్యక్తులు తమకొచ్చే జీతంతో (బతక నక్కర్లేదు., పై సంపాద నొచ్చే మార్గాలనేకం' అన్నదానికి యీ వెనకింటాయన (ప్రత్యక్ష సాక్ష్యం. పైగా రెండు చేతులా సంపాదిస్తున్న పెద్దమని షని వూళ్ళో పెద్ద పేరు!!

ఇలాంటి యిరుగు పొరుగుల మధ్య వుంటున్న ధర్మారావుకు అశాంతికి లెక్క లేదు. పైగా రమ పై సంపాదన (చ్చే మార్గాలనేకం చెపుతుంది. కాలేజీలోని విద్యార్థులకు (ప్రయివేట్లు చెప్పి మేడలు కట్టిన లెక్చెరర్లని అనేకమందిని చూపించి 'మీరూ ఆ పని చెయ్యరాదూ?' అం టుంది. కానీ ధర్మారావుకివేం నచ్చలేదు. (ప్రయివేటు చెప్పమని వచ్చిన కుర్రాళ్లతో 'మీకు తెలియనివి చెప్పించుకునేం దుకు నా దగ్గరకు మీ రెప్పుడయినా రావచ్చు. అందుకు మీరు నా కేమీ యివ్వ నక్కర్లేదు' అని చెప్పేవాడు.

*  *  *

(చదువరికి రచయిత మనవి: మధ్యలో నీ గొడవేమిటని కోప్పడకండి సార్! ఆర్ మేడమ్! మధ్యలో కాదండి. చివరి కొచ్చేశాం. ఇప్పుడు నాకో చిన్న చిక్కొచ్చి పడిందండి. ఈ ధర్మారావు యింతవరకూ బాగానే వుండి యిప్పుడు పెద్ద (టబులిస్తున్నాడు. ఇంత వరకూ యితనిచేత ఎంత చక్కగా, ఎంత ఉదాత్తంగా సినిమాలో హీరోమాదిరి, అందు లోనూ తెలుగు సినిమాలో హీరోమాదిరి, సుఖాన్ని త్యాగం చేయించి, కష్టాలకి స్వాగతం పల్కించానండి! "ఇలాగే చివరిదాకా ఉండు ధర్మారావ్!" అంటె వినటం లేదండి. "అలా ఉంటానికి నేను నీ కథలోని పాత్ర నను కున్నావా?" అని ఎదిరిస్తున్నాడండి. అతన్ని నేను సృష్టించలేదుట. అతనీ దేశంలో యీనాడు జీవిస్తున్న ఒక మనిషిట! నేనాడిం చినట్లాడడుట. అంతా తనిష్టమేనుట. ఇంకా పైగా "నన్నిట్లా కష్టాల్లోకి తోసేస్తా వెందుకు? నీ చుట్టూ వున్న మనుషు ల్నొక సారి చూడు.....వాస్తవాన్ని రాయవోయ్" అని ఎదురు (ప్రశ్నలు వేస్తున్నాడండి..... ఇహ లాభం లేదండి. అత నిష్టాని కతన్నొది లేస్తున్నాను.....ఇంక అతన్చేసే పనులకి నేను బాధ్యుణ్ణి కాను. మీరతన్ని హీరో అనిపిలిస్తే పిలవండి. లేకపోతే లేదు.....ప్చ్.....నేనాడించి నట్లాడితే చక్కగా చివరికి అతన్ని పెంకు టింట్లోంచి పూరిపాకలోకి మార్పించి 'అహా! ఈ గృహమేకదా స్వర్గసీమ!' అని అని పిద్దామనుకుని ఎంత ఉబలాటపడ్డాను!..... 'హుఁ.....నీ సంతోషంకోసం నా సంతోషం పాడు చేశావ్ ధర్మారావ్!' పాడు చేశావ్!' రచయిత ఫేడౌవుట్)

*  *  *

ఒక ఏడాది గడచింది. ఈ ఏడాదిలో ధర్మారావు చాలా మారిపోయాడు. ఆ పెంకు టింటిని తనే కొనేశాడు. వచ్చే సంవత్సరం ఆ పెంకుటింటి స్థానంలో ఒక డాబా కట్టా లనుకుంటున్నాడు. ధర్మారావు యిప్పుడు ట్యూషన్లు చెపుతున్నాడు. (పొద్దున ఆరిం టినుంచి తొమ్మిదింటిదాకా మూడు బ్యాచ్‌ల స్టూడెంట్లు వస్తూవుంటారు. సాయంకాలం అయిదింటినుంచి ఆరింటిదాకా ఒక ట్యుటో రియల్ కాలేజీలో లెక్చెర్ యిస్తాడు. సాయంత్రం ఆరున్నర దగ్గర్నుంచి రాత్రి తొమ్మిదిన్నరదాకా మళ్లీ యింకో మూడు బ్యాచ్‌ల స్టూడెంట్లకో ట్యూషన్.

రమ ముఖంలో యిప్పుడెంతో సంతృప్తి. టెర్లిన్ చీర కట్టుకుని అతి సుకుమారంగా కాల్ గ్యాస్ స్టౌ దగ్గర నిలబడి వంట చేస్తుంది. కొత్తల్లో కొన్నాళ్లు కాల్‌గ్యాస్ మండుతుంటె ధర్మారావు గుండెల్లో కొన్నివేల కాల్‌గ్యాస్ మంటలు ఉండేవి. ఆ మంటలకు అంతరాత్మ ఆహుతయిపోయింది. ఇప్పుడు ధర్మా రావుకా అంతరాత్మ బాధలేదు. ఈ కాలేజీలో చెయ్యాల్సిన పని నేను సవ్యంగా చేస్తున్నాను. కాలేజీ వదలిన తర్వాతగదా నేను మిగతా విష యాలు చూసుకుంటున్నాను" అధైర్యంగా సమాధానం చెప్పుకుంటున్నాడు. అంతేగాదు.

'మేష్టారూ! ఈ (ప్రాబ్లెమ్ తెలియలేదు. చెప్తారా?' అని స్టూడెంటు స్టాఫ్‌రూం కొస్తే—

'నీకు వకంతట అర్థం కాదోయ్!..... నా దగ్గర (ప్రయివేటుకు చేరు' అని చెప్పే ధైర్యం కూడా ధర్మారావుకొచ్చేసింది.

అయ్యో!.....రోజులు మారాయ్! మనిషి విలువ మనీపర్సుపై ఆనిబట్టి ఉంటోంది. అందులోకి ఆ డబ్బు యెలా వచ్చిందా అన్నది యెవ్వరికీ అక్కర్లేదు. అందులో డబ్బుం డటమే కావల్సింది. ఈరోజుల్లో డబ్బుకోసం బాధ పడక్కర్లేదు. దాన్ని సంపాదించటానికి చాలా మార్గాలున్నాయ్. డబ్బు చేసుకోవాలనే ధ్యాస ఉండాలిగాని సంపాదించని పాపపు డబ్బు యిలా వచ్చి పడుతుంది. అలా డబ్బు సంపా దించలేనివాడు అసమర్థుడు. మనిషి అసమర్థు డనిపిలిపించుకునేందుకు భయపడుతున్నాడు గానీ అవినీతిపరుడనిపిలిపించుకునేందుక్కాదు. పాపపు డబ్బొచ్చే మార్గాలు చాలా ఉన్నాయ్ గనుక వెన్నెముకలేని ధర్మారావులాంటి మను షులు ధర్మారావులుగా ఎంతోకాలం ఉండ లేరు. ●

